**:: "శ్రీమద్రామాయణం – బా ల కాం డ – సకలసంపత్ప్రదం" ::**

**:: రచన : శ్రీ రామదాసులవారి కీర్తన – 01.05.2023 ::**

**:: గానం : శ్రీ గురజాడ మధుసూదనరావు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::**

**01.** పల్లవి : శ్రీరామ నీ నామ మేమి రుచిరా ।
ఓ రామ నీ నామ మెంత రుచిరా ॥ ॥ శ్రీరామ ॥

**02.** చరణం :
కరిరాజ ప్రహ్లాద ధరణి విభీషణుల గాచిన నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥
కదళీ ఖర్జూరాది ఫలములకధికమౌ కమ్మని నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥

**03.** చరణం :
నవరసములకన్న నవనీతములకంటె అధికమౌ నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥
పనస జంబూ ద్రాక్ష ఫల రసములకంటె అధికమౌ నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥

**04.** చరణం :
అంజన తనయ హృత్కమలంబునందు రంజిల్లు నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥
శ్రీసదాశివుడు తానేవేళ భజియించు శుభరూప నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥

**05.** చరణం :
సారములేని సంసార తరణమునకు తారకము నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥
శరణన్న జనులను సరగున రక్షించు బిరుదుగల్గిన నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥

**06.** చరణం :
తుంబుర నారదుల్ డంబుమీరగ గానంబుజేసెడి నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥
అరయ భద్రాచల శ్రీరామదాసుని ఏలిన నీనామ మేమిరుచిరా ॥ ॥ శ్రీరామ ॥

\- - -